నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట
ఆదివారం 22 ఫిబ్రవరి 2026 పేజీలు 8



# స్మార్ట్ సిటీగా మారనున్న నల్లగొండ



**వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా కృషి**

**పిస్తా హౌస్ ను ప్రారంభించిన రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ ల మంత్రి కోమటిరెడ్డి**

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి కానున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పిస్తా హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లోని హైదరాబాదు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ ను మేయర్ బుర్రి చైతన్య రెడ్డితో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు కోట్లాది రూపాయలతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు.నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.సూపర్ స్మార్ట్ సిటీ తో పాటు గ్రీన్ సిటీగా చేస్తామని అన్నారు.హైదరాబాద్ కు దీటుగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.చెత్త రహిత సిటీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శంగా తీసుకునే విధంగా రెండు సంవత్సరాల కాలంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పిస్తా హౌస్ బ్రాంచ్ ను నల్గొండలో కూడా ఏర్పాటు చేయడం పట్ల ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమం లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇటికల మంగమ్మ శ్రీనివాస్ తోపాటు పలువురు కార్పొరేటర్లు, పిస్తా హౌస్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### పదవ తరగతి చదివే విద్యార్థులపై

# ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**

**నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



**విశ్వంభర, భువనగిరి:** విద్యార్ధి దశలో పదవ తరగతి అనేది మొదటి మెట్టు కాబట్టి విద్యార్థులు కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం భువనగిరి పట్టణంలోని బీచ్మహళ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మొత్తం ఎంత మంది ఉన్నారని అడిగి తెలుసుకొని అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంతమంది ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులు అందరూ ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాల కి వస్తున్నారా. లేదా ఎవరైనా గైర్హాజరు అవుతున్నారా అని ఆరా తీశారు. తదనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులను ఫిజిక్స్, గణితం సబ్జెక్టుల్లో లో ప్రశ్నలు వేశారు. రోజు ఉదయాన్నే 5 గంటలకు లేచి రెగ్యులర్ గా ఫార్ములాస్ ఒకటి రెండు సార్లు బట్టి పట్టినట్లయితే పాస్ (మిగతావార్త 2వ పేజీలో )

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ముగిసిన 'స్కిల్-స్ప్రింట్ 2.0' హ్యాకథాన్



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్ ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో 'స్కిల్-స్ప్రింట్ 2.0' హ్యాకథాన్ శనివారం ఘనంగా ముగిసింది. సీఎస్ఈ , ఏసీఎస్ఈ డిపార్ట్మెంట్ ల సంయుక్త ఆధ్వర్యంలో

# జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా

**చోరికి గురైన సుమారు 22 లక్షల విలువగల**

**107 మొబైల్ ఫోన్లను రికవరీ అందించాం**

**సంవత్సర కాలంలో 1430 మొబైల్స్ ను బాధితులకు అందించాం**

**సెల్ ఫోన్ వినియోగించడంలో జాగ్రత్తలు పాటించాలి**

**మొబైల్ కేంద్రంగా సైబర్ మోసాలు జరుగుతున్నాయి**

**జిల్లాలో 10వ సారి బాధితులకు మొబైల్స్ అందించిన ఎస్పీ నరసింహ**



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన సుమారు 22 లక్షల విలువగల 107 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటుచేసి .ఎస్పినరసింహ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 22 లక్షల రూపాయల విలువ గల 107 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ చేతుల మీదుగా 10వ సారి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు (భాదితులకు) అందజేయడం జరిగింది. ప్రస్తుత ఈరోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం, ఆర్థిక పరమైన అంశాలకు వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు ముఖ్యమైనవి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు (మిగతావార్త 2వ పేజీలో )

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## సీనియర్ సివిల్ జడ్జి మంజుల సూర్యవర్



**కట్టంగూర్ మేజర్ న్యూస్:** చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని నకిరేకల్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ చైర్మన్ మంజుల సూర్యవర్ పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ప్రపంచ సామా జిక న్యాయ దినోత్సవం, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కట్టంగూరులో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో చట్ట అవగాహన..న్యాయ సాక్షరతశిబిరంలో జడ్జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులను ఉద్దేశించి మాట్లాడుతూ నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలు అమలులో ఉన్న చట్టాలు, న్యాయపరమైన హక్కుల గురించి అవగాహన కలిగిస్తూ ప్రసం గించారు. సమాజంలో ప్రతి పౌరుడికి సమాన న్యాయం అందడం రాజ్యాంగ హామీ అని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహా యం అందించడం న్యాయ సేవా సంస్థల ప్రధాన బాధ్యత అని పేర్కొ న్నారు. కోర్టు వివాదాల పరిష్కారంలో న్యాయవాదిని నియమించుకోలేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందించి న్యాయపరమైన సహాయం చేస్తున్నామని ఈ సందర్భంగా వివరించారు. కక్షిదారుల మధ్య తగాదాలను సఖ్యతతో పరిష్కరించే లోక్ అదాలత్ వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల ప్రాముఖ్యతను వివరించారు. మైనర్ బాలురు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండి, సమయపాలనతో కష్టపడి చదవాలని, కష్టంతో కాకుండా ఇష్టంతో అభ్య సించిన విద్య జీవితాంతం నిలిచిపోతుందని తెలిపారు. భవిష్యత్తులో బా ధ్యత గల పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షిం చారు. మాతృభాష మన ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొంటూ అంతర్జా తీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే నిర్వహించిన కవిత, పద్య పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు సభను అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్కాముల శ్యా మల శేఖర్, మండల విద్యాధికారి అంబటి అంజయ్య, కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్, ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దోరేపల్లి పద్మావతి, హైకోర్టు న్యాయవాది డాక్టర్ శేరి ఛత్రపతి, న్యాయవాదులు ఎ.వీరస్వామి, వి.వెంకన్న, ఉపాధ్యా యులు కొంక ఆంథోనీ, మహమ్మద్ అబ్దుల్ గఫూర్, చిన్ని శ్రీనివాస్ పాల్గొన్నారు.

# యూరియా కోసం సింగిల్ విండో కార్యాలయానికి తాళం వేసిన రైతులు



**చిట్యాల, మేజర్ న్యూస్:**చిట్యాల మండలంలోని వెలిమినేడు పిఎసిఎస్ కార్యాలయం ముందు శనివారం రైతులు ధర్నా చేశారు. కార్యాలయానికి వచ్చిన యూరియా బస్తాలు స్థానిక రైతులకు ఇవ్వకుండా యాప్ లో నో స్టాక్ అని చూపించడాన్ని రైతులు నిరసిస్తూ కార్యాలయ గేటుకు తాళం వేశారు. శుక్రవారం సాయంత్రం కార్యాలయానికి 560 యూరియా బస్తా లు వచ్చాయని దానిని మరుసటి రోజు అనగా శనివారం ఉదయం 9:30 కు ఆన్లైన్లో ఉంచుతామని ప్రతి ఒక్క రైతు యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలని రైతులకు తెలిపినప్పటికీ ఉదయం తొమ్మిదిన్నర గంటలకు బుక్ చేసుకోవాలని యాప్ ఓపెన్ చేయగా 9:32 నిమిషాలకు యాప్ లో నోస్టాక్ అని రావడం చూసి రైతులు కోపోద్రిక్తులై ఒకసారిగా కార్యాలయశీ ముందుకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సమాచారం తెలుసు కున్న మండల వ్యవసాయ అధికారి గిరిబాబు వెలిమినేడు సింగిల్ విండో కార్యాలయానికి వచ్చి పరిస్థితిని గమనించి రైతులకు నచ్చజెప్పే ప్రయ త్నం చేశారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా రైతులకు సులువుగా యూరియాను అందించవచ్చనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ యాప్ ను ఏర్పాటు చేసిందని రైతులు దీనిని అవగాహన చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్యాల యం తాళం తీయించి రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 15 రోజులుగా యూరియా కోసం ఎదురుచూస్తున్నప్పటికీ వచ్చిన యూరియా వచ్చినట్టుగానే తమ కళ్ళముందే మాయమవుతుంది తప్ప తమకు ఒక్క బస్తా కూడా దక్కడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా బుకింగ్ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫెర్టిలైజర్ యాప్ పై రైతులకు సరైన అవగాహన లేకపోవడం వల్లే యూరియా బుక్ చేసుకోలేకపోతున్నారని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపో తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అధికారుల తప్పిదమని స్థానిక రైతులకు ఇవ్వకుండా ఆన్లైన్లో ఎవరెవరో ఎక్కడెక్కడి నుండో బుక్ చేసుకున్న వారికి యూరియా ఇవ్వడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు..ఆన్లైన్లో బుక్ చేసుకున్న వారికే యూరియా అందిస్తున్నాం: కార్యదర్శి రాజిరెడ్డి ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఆన్లైన్ లో బుక్ చేసుకున్న రైతులకు యూరియాను అందిస్తున్నామని కాకపోతే యూరియా ఆన్లైన్లో పెట్టగానే ఇతర ప్రాంతాల నుండి రైతులు బుక్ చేసుకోవడం వల్ల స్థానిక రైతులకు లభించకుండా పోతుందని దీనిపై అవగాహన కలిగి ఉండాలని సింగల్ విండో కార్యదర్శి రాజిరెడ్డి చెబుతున్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం

ఆలేరు,మేజర్ న్యూస్:యాదాద్రి భువనగిరి జిల్లాలోని గవర్నమెంట్ ఐటిఐ ఆలేరులో 2025--26 విద్యాసంవత్సరానికి సంబంధించిన వివిధ ట్రేడ్స్‌కు అవసరమైన ప్రాక్టికల్ మెటీరియల్ కొనుగోలు చేయుటకు ఆఫ్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.హరికృష్ణ తెలిపారు.సంస్థలో నిర్వహించబడుతున్న ఫిట్టర్,ఎలక్ట్రీషియన్, కోప (ఋరూ),ఐఓటీ (×శీ),సోలార్ టెక్నీషియన్ తదితర ట్రేడ్స్‌లో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించేందుకు అవసరమైన పరికరాలు,సామగ్రి మరియు ఇతర మెటీరియల్ సరఫరా చేయుటకు అర్హత కలిగిన సరఫరాదారులు,సంస్థలు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు.దరఖాస్తుల స్వీకరణ తేదీలు 23.02.2026 నుండి 28.02.2026 సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతాయి.నిర్ణీత గడువులోపు సమర్పించిన దరఖాస్తులనే పరి గ ణనలోకి తీసుకోబడతాయని పేర్కొన్నారు.ఆలస్యంగా అందిన దరఖా స్తులు పరిశీలించబడవని స్పష్టం చేశారు.సమర్పించిన టెండర్ల ఫైనలై జేషన్ ప్రక్రియ 02.03.2026 ఉదయం11 గంటలకు కలెక్టరేట్ సమా వేశ మందిరంలో పారదర్శకంగా నిర్వహించబడుతుందని తెలిపారు. సం బంధిత సరఫరాదారులు ఆ సమయానికి హాజరు కావచ్చని సూచించారు. అర్హతగల ˇరఫరాదారులు నిబంధనలు,షరతులను పాటిస్తూపూర్తి వివ రాలతో తమ అప్లికేషన్లు సమర్పించాలని ప్రిన్సిపాల్ బి. హరికృష్ణ కోరారు.

## మాతృభాష పట్ల ప్రతి ఒక్కరూ మక్కువ కలిగి ఉండాలి




**నేరేడుచర్ల మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సంద ర్భంగా పిఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నత పాఠశాలనందు ఘనంగా వేడుకలు నిర్వహించారు తెలుగు భాష సాహిత్యాలపై చర్చాగోష్టి నిర్వహించారు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ మాతృభాష పట్ల ప్రతి ఒక్కరూ మక్కువ కలిగి ఉండాలని మాతృభాషాపరిజ్ఞానమే విద్యార్థుల విజ్ఞానసముపార్జనకు మూలం అని విద్యార్థులు మాతృభాష పరిజ్ఞానం సాధించాలని అన్నారు కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు టి రామ్మూర్తి బి బికోజీ ఎం బాలు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## శిక్షణను పూర్తి చేసుకున్న వార్డు సభ్యులు



**తుర్కపల్లి , మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మొదటి విడత ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు శిక్షణ పూర్తయిందని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు.. శనివారం ట్రైనింగ్ పూర్తయిన వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను అంద జేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడత 133 మంది వార్డు సభ్యులకు శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. రెండో విడత ఈనెల 23 నుండి 27 వరకు 132 మంది సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్ ,పవన్ కుమార్, గణేష్, ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చండూర్ మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్ :** చండూర్ మున్సిపాలిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన గాంధీజీ విద్యాసంస్థల అధినేత, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులుని శనివారం గుర్రంపోడ్ మండల కేంద్రంలోని లిటిల్ చాం పియన్స్ స్కూల్ కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకలంగా కలిసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పిల్లి శ్రీనివాస్ మాట్లా డుతూ.. విద్యావేత్తగా, సామాజిక కార్యకర్తగా డాక్టర్ కోడి శ్రీని వాసులుకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇప్పటికే గాంధీజీ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆయన,చైర్మన్ పదవిలో ఉండి చండూర్ మున్సి పాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తారని, ప్రజలకు మరింత చేరువ గా ఉంటూ సేవలు అందిస్తారని ఆకాంక్షించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్‌ను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో లిటిల్ చాంపియన్స్ స్కూల్ డైరెక్టర్ రొండి వెంకన్న, ఇంచార్జి కడారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ యన్.పి ఫౌండేషన్ లక్ష్యం




**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** సామాజిక సేవ లక్ష్యం గా మొదలవుతున్న యన్.పి ఫౌండేషన్ లోగోను మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేం దర్ అయన నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి తీసుకుంటున్న కార్యక్రమా లను అభినందించడం తోపాటు విద్యా, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సంస్థ చేయబోతున్నటువంటి సేవలు ప్రశంసనీయమని పేర్కొ న్నారు. యన్.పి ఫౌండేషన్ లక్ష్యాలు, విలువలను, ప్రతిబింబిస్తూ ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు దోహదపడుతుందని అన్నా రు. ఈ ఫౌండేషన్ యొక్క దృక్పథం, సామాజిక బాధ్యత మరియు సేవా నిబద్ధతకు చిహ్నమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజాహిత కార్యక్ర మాలను చేపట్టాలని సంకల్పించారు. హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరాశ నిస్పృవులకు గురైనటువంటి జీవితా లను శక్తివంతం చేయడం వారి యొక్క భవిష్యత్తును సుసంపన్నం చేయడ మే లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తుందని అన్నారు. ఫౌండేషన్ లోగో ఆవిష్క రణ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ తన్నీరు రాంప్రభు, సెక్రటరీ నిర్మలా దేవి, కళాపూర్ణ, నర్రి నరసింహ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ముగిసిన 'స్కిల్-స్ప్రింట్ 2.0' హ్యాకథాన్

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన ఈ హ్యాకథాన్ నిరంతరాయంగా కొనసాగింది. ప్రధానంగా 'సస్టైనబిలిటీ,ఎన్విరాన్మెంట్' అంశంపై విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు. తమ మేధస్సుకు పదును పెట్టి, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ పరిష్కారాలను రూపొందించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను గ్లోబల్ డేటా కంపెనీకి చెందిన డెవలప్‌మెంట్ మేనేజర్ శివ కుమార్ బొమ్మి, ప్రాక్టీస్ హెడ్ శీరం నాగేశ్వర రావులు 'టెర్మినల్ ఎవాల్యుయేటర్స్'గా వ్యవహరించి నిశితంగా పరిశీలించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు ప్రసంగిస్తూ.. ప్రతిఒక్క విద్యార్థి సమాజానికి, ప్రజలకు ఉపయోగపడేటువంటి తమ వినూత్న ఆలోచనలను ఆచరణలోనికి తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటువంటి హ్యాకథాన్‌లు విద్యార్థులలో టీమ్ వర్క్ మరియు ప్రాక్టికల్ ఆలోచనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ఇష్టంతో కొత్త ప్రయోగాలు చేయడం ద్వారా ఇంజినీరింగ్ రంగం పరంగా క్లిష్ట సమస్యలకు పరిష్కారాలు వెతకాలని సూచించారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా, వ్యవసాయం వంటి ఏ రంగం తీసు కున్నా అందులో ఇంజినీర్ల పాత్రే కీలకమని, విద్యార్థులు తమ ఐడియాలను స్టార్టప్స్‌గా మార్చుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోవిజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, హెచ్ఓడీలు, అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి ప్రతినిధి , మేజర్ న్యూస్:



జిల్లాలో ప్రజలలో శాంతి భద్రతలు రహదారి రక్షణను బలోపేతం చేయుటకు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించిన ప్రకారం క్రింది ఆదేశాలు జారీ చేయబడుచున్నవి. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ యజమానులు / నిర్వాహకులు గమనించవలసినది ఏమనగా, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించే విధంగా అవగాహనకల్పించాలి. రహదారి భద్రత నిబంధనలు పాటించుట ప్రతి పౌరుని బాధ్యత. హెల్మెట్ వినియోగం ప్రాణరక్షణకు కుటుంబ సభ్యుల సంక్షేమం అత్యంత అవసరమైనది. 1. హెల్మెట్ ధరించని వ్యక్తులు పెట్రోల్ కోసం వచ్చినపుడు, ఖచ్చితంగా హెల్మెట్ ధరించు విధంగా అవగాహన కల్పించాలి. 2. ఈ విషయమై పెట్రోల్ బంక్ ప్రాంగణంలో స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేయాలి. 3. సంబంధిత సిబ్బందికి ఈఆదేశాలపై అవగాహన కల్పించాలి. ఈ ఆదేశాలను జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులలో అమలు చేయుధంగా చూడవలెను ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోబడును.

## గ్రామ పంచాయతీ పాలనలో సర్పంచుల పాత్ర కీలకం

### జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**భూదాన్ పోచంపల్లి మండల పరిదిలోని జలల్ పూర్ గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా శనివారము మండల లోని సర్పంచ్ లకి న ట్రైనింగ్ సెషన్ ని ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని అంశాలను, విధివిధానాలను సర్పంచ్ లు క్షుణ్ణం గా అవగాహన కలిగి ఉండాలన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సర్పంచులు తమ పాలనపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకొని గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.గ్రామాలలో అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలి అంటే సర్పంచ్ లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు.పంచాయతీ రాజ్ చట్టం లో సర్పంచ్ లకు పొందుపరిచిన అధికారాలు, విధులు తదితర అంశాల ను శిక్షణ లో భాగం గా క్షుణ్ణం గా అవగాహన చేసుకోవాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉంటుందన్నారు.ప్రతీ గ్రామం శుభ్రం గా ఉంచాలన్నారు.అనంతరం ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం పూర్తయిన సర్పంచులకు ధ్రువీకరణ పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**నూతనకల్, మేజర్ న్యూస్:**నూతనకల్ మండల పిఏసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న తండ్రి బుచ్చయ్య ఇటీవల మృతి చెందాడు.శనివారం తుంగ తుర్తి మాజీ శాసనసభ్యుడు గాదరి కిషోర్ కుమార్ మిర్యాల గ్రామంలోని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.ఈ కార్యక్రమంలో నూతనకల్, మద్దిరాల మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,ఎస్ఏ రజాక్,మరిపెద్ది శ్రీనివాస్ గౌడ్, బత్తుల సాయిల్ గౌడ్,జక్కి పరమేష్,సర్పంచులు గాడుదుల లింగరాజు యాదవ్,మహేశ్వరం మల్లికార్జున్,జటంగి సరిత కృష్ణ యాదవ్,రేసు వెంకటేశ్వర్లు,బత్తుల విద్యాసాగర్, కనకటి మహేష్,బండి అనిల్, మన్నెం సైదులు,రమేష్,కనకటి లింగన్న,మహేష్,యాకన్న, మధు తదితరులున్నారు.

## పదవ తరగతి చదివే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

మార్కులతో ఉత్తీర్ణత అయినట్టే అని తెలిపారు.పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున కష్టపడి చదవాలన్నారు.సెలవులో వాగుల్లో చెరువుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలు తెచ్చుకోకుండా , పరీక్షల మధ్యలో రెండు రోజులు కూడా పాఠశాలకు వచ్చి ప్రిపేర్ అవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకి కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. రైస్ క్వాలిటీ సరిగా లేకపోవడంతో వెంటనే సంబంధిత సివిల్ సప్లయ్ అధికారులకు ఫోన్ చేసి బియ్యం వెంటనే మంచి బియ్యం సరఫరా చేయాలని , మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి కరమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా

(మొదటిపేజీ తరువాయి)

కాజేస్తున్నారూ అని ఎస్పీ అన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగు తుందని. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేస్తున్నారని, ఇతర రాష్ట్రాలు బీహార్, ఒరిసా, జార్ఖండ్ ఇలా ఇతర రాష్ట్రాల వారి నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుందని. తప్పుడు ప్రవర్తన కలిగిన వ్యక్తులకు, నేరాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీస్ ఉండదు, సామాన్యుల పట్ల మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ అని ఎస్పీ అన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచిం చా రు. పోలీసు శాఖ కృత నిచ్చయంతో పనిచేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగింది అని అన్నారు.

**రోడ్డు భద్రత చర్యలు పాటించాలి...**

రోడ్లపై ప్రయాణం చేసే సమయంలో అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలి, కుటుంబ పెద్ద కు రోడ్డు ప్రమాదం సంభవించి ప్రాణాలు కోల్పోయే కుటుంభం పెద్ద దిక్కు కోల్పోతుంది అని అన్నారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు శాఖ అరైవ్ ఎలైవ్ అనే భద్రత మహా ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రోడ్డు భద్రత అపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు.

**అత్యాశకు పోవద్దు..**

ప్రజలు అత్యాసకు పోయి సైబర్ మోసాల బారిన పడోద్దు తక్కువ వడ్డీకి లోన్స్ ఉన్నాయి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు, బహుమతులు వచ్చాయి అంటే నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, మీ పిల్లలు డ్రగ్స్, అమ్మాయిల రవాణా లాంటి కేసుల్లో చిక్కుకున్నారు డిజిటల్ అరెస్ట్ చేస్తాం అని సిబిఐ, సిఐడి లాంటి దర్యాప్తు సంస్తల పేర్లు చెప్పి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇది నమ్మవద్దు డిజిటల్ అరెస్ట్ అబద్ధం అన్నారు.

**ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్..**

పోలీసు మీకోసం ఉన్నారు, ప్రజా భద్రతలో అనుక్షణం కృషి చేస్తున్నాము, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘి క చర్యలు, అక్రమ రవాణా పై పోలీసుకు సమాచారం ఇవ్వాలి, సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యలు, అక్రమాలు, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు, వీటిపై మాకు సమాచారం ఇవ్వండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు, ప్రజలు పోలీసులకు మిత్రులుగా ఉంటూనేరాల నివారణలో భాగస్వామ్యం కావాలి అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ సైబర్ వారియర్స్, డ్రగ్స్ నిర్మూల వారియర్స్ లాగా ఉండాలి వీటిపై సమాచారం ఇస్తే మీరు పోలీసుతో భాగస్వామ్యం అయినట్లే, సైబర్ మోసాల గురించి చుట్టుపక్కల వారికి అవగాహన కలిగించాలి.

**పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు..**

పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు. బాధితులు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ కు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను జజు×= అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నరసింహ ఐపీఎస్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు.

## శ్రీ భవాని శంకర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని రెగట్ట గ్రామంలో శ్రీ భవాని శంకర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్ను శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ భారత వెంకన్న తో కలిసి పోస్ట్ ఆవిష్కరించారు. ఈనెల తేది 26 గురు వారం రాత్రి 11 గంటల 40 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం, 27వ తేదీ నంది వాహన సేవ ,28వ తేదీ రథోత్సవం, మార్చి 1 తేదీన అగ్నిగుండాలు జరుగుతా యని వివరించారు. దేవస్థాన అభివృద్ధి కమిటీ చైర్మన్ గంజి చంద్రమౌళి, కార్యదర్శి దొమ్మాటి అంజయ్య ,కోశాధికారి కర్ణాటక శ్రీనివాస్, తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాలకూరి వెంకటేశం, ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, మాజీ కో-ఆపరేటివ్ సభ్యులు ఎర్రోళ్ల ఎల్లయ్య, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మానవాళికి కమ్యూనిజమే మార్గం



**హాలియా, మేజర్ న్యూస్:**
రెడ్ బుక్ డే అనేది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఒక ముఖ్యమైన దినోత్సవమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం సుందరయ్య భవన్ హాలియాలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను అధ్యక్షతన నిర్వహించిన రెడ్ బుక్ డే సందర్భంగా బరితెగించిన అమెరికన్ సామ్రా జ్యవాదం అనే బుక్ ను సిపిఎం నాగార్జున సాగర్ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారా యణ మాటాడుతూ సామాజిక మార్పు, మానవ హక్కులు, సమా నత్వం కోసం రాసిన గొప్ప పుస్తకాలను గౌరవించుకోవడానికి ఈ రోజును కేటాయించారని అన్నారు. 1848 ఫిబ్రవరి 21న కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఏంగెల్స్ రాసిన "కమ్యూనిస్ట్ మేనిఫెస్టో" మొదటిసారిగా ప్రచురించబడింది. ఈ పుస్తకం ప్రపంచ చరిత్రను, రాజకీయాలను మరియు సామాజిక ఆలోచనా దృక్పథాన్ని విప్లవాత్మకంగా మార్చివేసింది. ఆ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్క రించుకుని ఈ రోజును నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అభ్యుదయ రచయితలు, మేధావుల మీద దాడులు పెరుగుతున్న తరుణంలో,అంటే ప్రజాస్వామ్య విలువల కోసం, అణచివేతకు వ్యతిరేకంగా, శ్రామిక వర్గాల హక్కుల కోసం రాసిన సాహిత్యానికి ప్రాచుర్యం కల్పించడం. స్వేచ్ఛా ఆలోచనలను మరియు పుస్తకాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ దినోత్సవం పుట్టిందని,'రెడ్ బుక్' అంటే కేవలం కమ్యూనిస్ట్ పుస్తకాలు అని మాత్రమే కాదు. సామాజిక న్యాయం, సమానత్వం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం, మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఏ అభ్యుదయ పుస్తకాన్నైనా 'రెడ్ బుక్'గా పరిగణించాలని విప్లవ భావాలు అభివృద్ధి చేసే లక్ష్యంతో కుల, మత, వర్గ విభేదాలకు వ్యతిరేకంగా పోరాడిన మేధావుల రచనలను నేటి తరానికి పరిచయం చేయాలి. ప్రపంచవ్యాప్తంగా అమెరికా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ తమ ఆయుధాలను అమ్ముకోవడానికి దేశాల మధ్యన యుద్ధాలు సృష్టిస్తుందని ఆరోపించారు యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా మానవాళిని ఏకం చేయాల్సిన కర్తవ్యం మనపై ఉందని అన్నారు అమెరికా సామ్రాజ్యవాద యుద్ధోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. సుంకాలను పెంచుతూ దేశాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న అమెరికాసామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుక రావలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎంమండల కార్యదర్శిలు దైద శ్రీను, అవుత సైదులు, దుబ్బ రామచంద్రయ్య, జటావత్ రవి నాయక్, మండల కమిటీ సభ్యులు కోమాండ్ల గురువయ్య, ఎస్ కే బషీర్, కత్తి శ్రీనివాస్ రెడ్డి, ఆకారపు నరేష్, పల్లపు ఇదయ్య,కోరే రమేష్, దొంతాల నాగార్జున, దొరేపల్లి మల్లయ్య, ముత్యాల కేశవులు, పొదిల వెంకన్న, వెంపటి మహేష్, జానీ, రామకృష్ణ, అన్నేపాక శ్రీను, వర్షిత్ పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :** నార్కెట్ పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో బేటీ బచావో బేటీ పడవోకార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. బాలికలకు బాల్య వివాహాల మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది . ఈ వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపించిన బాలికలకు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను ప్రిన్సిపాల్ చేతుల మీదగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ వెల్లం ఎంఈఓ నరసింహ సార్ ,ఉపాధ్యాయులు నార్కెట్ పల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపల్ రాములు. సూపర్వైజర్ సరిత ఎం ఎస్ కె శ్రీదేవి. అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## కిట్స్ ఈఈఈ విద్యార్థుల క్షేత్ర స్థాయి పర్యటన



కోదాడ , మేజర్ న్యూస్: కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల బీటెక్ ఈఈఈ రెండువ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు శనివారం ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా సిలేరు పవర్ ప్లాంట్ సందర్శనకు తరలి వెళ్లారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో సీలేరు విద్యుత్ సంస్థ సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ ప్రసాద్, మరియు లక్ష్మణ్ విద్యార్థినులకు విద్యుత్ ఉత్పత్తి ప్రాధాన్యత గురించి విద్యార్థులకు విపులంగా వివరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు .ఈ విజిట్ లో కళాశాల అద్యాపకులు రామకృష్ణ, మౌనిక, విద్యార్థులు పాల్గొన్న రు .ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు,విభాగాధిపతి డాక్టర్ శివాజీ పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయ కార్యక్రమం చర్చపై మహిళ అధికారిపై అనుచిత ప్రచారం తగదు



**రాజపేట,మేజర్ న్యూస్:** రాజపేట మండలం రైతు వేదికలో రాజకీయ వివాదం చెలరేగింది. ఈ నెల 19న రఘునాధపురం రైతు వేదికలో నిర్వహించాల్సిన కార్యక్రమం రాజపేట రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజ వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు యూరియా, రసాయన ఎరువులు తగ్గించి, పేడ మరియు ఇతర సహజ వనరులతో పంటలు పండించాలని నిపుణులు సూచించారు. ఆరోగ్యకరమైన ఆహారం ద్వారా బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులను దూరం పెట్టవచ్చని కార్యక్రమంలవివరించారు.కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారికి రఘునాధపురం గ్రామాల సర్పంచ్, మరియు ఉపసర్పంచులకు ముందుగా సమాచారం ఇచ్చినా ఉప సర్పంచ్ మాత్రమే హాజరై, సర్పంచ్ హాజరు కాలేదు. కొంతమంది కాంగ్రెస్ సమావేశమని చేసిన దృశప్రచారలపై రాజపేట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగారం రేణుక స్పందించి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సహజ వ్యవసాయ కార్యక్రమం పై రఘునాధపురం సర్పంచ్ దురుద్దేశంగా అసత్య ప్రచారాలను ఖండిస్తున్నామని,కాంగ్రెస్ సమావేశంగా అభివర్ణించడం సబబు కాదని అధికారులపై ఆరోపణలు చేయడం తగదని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు గౌరవంతో వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమానికి రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. ఈ సదస్సులో అఖిలపక్ష నాయకులు, రైతులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు అని అన్నారు.కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బడే ఉపేంద్ర, ప్రధాన కార్యదర్శి ఉమా,విజయిబాయి, మానస, లక్ష్మి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి, ఎమ్మెల్యేల సహకారంతో వైద్య శాల లో వసతుల కల్పనకు కృషి



**కోదాడ, మేజర్ న్యూస్:** మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో అంబేద్కర్ కాలనీ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం కోదాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నూతనంగా మున్సిపల్ చైర్ పర్సన్గా ఎన్నికైనఎర్నేని కుసుమ బాబును సన్మానించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు.సిబ్బందినిత్యంఅందుబాటులో ఉండి ఉత్తమ సేవలందించి పేరు సాధించాలన్నారు. కాగా మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు కౌన్సిలర్లు తోట జ్యోతి శ్రీనివాస్, జిల్లే పెల్లి నాగేశ్వరరావు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, సిబ్బంది తదితరులు ఉన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కేఎల్ఆర్ కాలనీలో ని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కాలనీవాసులు చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబును, వైస్ చైర్మన్ మల్లేశ్వర రెడ్డి, కౌన్సిలర్లు మామిడి రామారావు, చీమ నరేష్ లను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కుసుమ మాట్లాడుతూ కాలనీలో సమస్యల పరిష్కారానికి వార్డు సభ్యులతో కలిసి పరిష్కరిస్తానన్నారు.

## గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** సర్పంచులు, అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి గ్రామపంచాయతీల వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ లు తోడ్పడాలని ఎంపీడీవో బాలాజీ కోరారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు, ఉప సర్పంచ్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ ఉత్తర్వుల అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం తో తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించి, పారదర్శక పాలనలో భాగస్వాములవుతారని ఎంపీడీవో అన్నారు. అనంతరం వివిధ గ్రామాల వార్డు సభ్యులు, ఉపసర్పంచులకు ఎంపీడీవో శిక్షణ సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ దయాకర్, మాస్టర్ ట్రేనర్స్ హుస్సేన్, ఎండి ఖదీర్, సైదిరెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తీర్ణ పనులను కొలతలను పరిశీలించిన ఎంపీడీవో

**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి జీ.జలంధర్ రెడ్డి వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న రహదారి విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న కొలతల ప్రక్రియను అధికారులు వివరించారు. అదేవిధంగా ఫుట్పాత్ రహదారి పక్కన దుకాణాలు నిర్వహిస్తున్న పౌరులతో మాట్లాడి, రహదారి విస్తరణ వల్ల ప్రభావితమవుతున్న వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభావిత వ్యక్తుల పేరు, వృత్తి/వ్యాపారం, గుర్తింపు వివరాలు తదితర సమాచారాన్ని సేకరించి ఎమ్మెల్యేకు సమర్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, కరోబార్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

**ఎలుక రాజుల మంజుల భర్త నరసింహ గ్రామం గొల్లపల్లి మండలం వలిగొండ కు చెందిన కొండమడుగు గ్రామ పరిధిలోని ప్లాట్ నెం.209కి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ 684/2017 సర్వే నెంబర్ 562.63.64.65.583 గలవి వలిగొండ నుండి భువనగిరికి బస్సులో ప్రయాణిస్తుండగా పడి పోయినవి దొరికిన వారు ఈ సెల్ నెంబరుకు 9000986498 తెలియజేయగలరు**

# శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం
## వైభవంగా జరిగిన శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం ఫాల్గుణ మాసం శుక్ల పక్షము శిశిర ఋతువు చవితి శనివారము కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగిందిఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారుఉదయం 7గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోకకళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు.స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికిపంచామృతములు,పసుపు,సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులుసమర్పించారు.ఉదయం 10:30లకువిశ్వేశ్వరుడైన శ్రీవేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములువేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు.

# విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బిట్ బ్యాంకు పుస్తకాలు పంపిణీ



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం వెంకటంపేట జెడ్పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అందరికీ కొండమల్లే పెల్లికి చెందిన శ్రీ క్రాంతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆల్ ఇన్ వన్ బిట్ బ్యాంకు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం. సురేందర్, ఉపాధ్యాయులు దేవకుమార్, శ్రీ రాములు, పి శ్రీరాములు, విష్ణుకాంత రామ్ రెడ్డి ,సురేష్, శ్రీకాంత్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటూరు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుండిగల్. అశోక్ ,చిన్న నాయక్ ,నాగయ్య తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకము ధరఖాస్తులకు ఆహ్వానం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**2026 విద్యా సంవత్సరములో అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకము క్రింద యస్.సి కులములకు చెందిన అర్హులైన విద్యార్థినీ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులకు ఉపకార వేతనముల కొరకు ధరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది. 31.03.2026 వరకు కలదని, ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పి. సాహితి ఒక ప్రకటన లో తెలిపారు. దరఖాస్తు చేసుకొనుటకు ఈ -- పాస్ వెబ్ సైట్https://telanganaepass.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# శ్రీనిధి బకాయిలు త్వరితగతిన చెల్లించాలి

## చైర్ పర్సన్ చిలుకూరి సుధా- బాలకృష్ణ



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** పొదుపు సంఘాలలోని మహిళలు తీసుకున్న శ్రీనిధి రుణాల బకాయలు త్వరిత గతిన చెల్లించే విధంగా వార్డు అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్ లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మిర్యాలగూడ మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా-బాలకృష్ణ కోరారు. శనివారం మిర్యాల గూడ మున్సిపల్ సమావేశం మందిరంలో శ్రీనిధి రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనిధి జోనల్ మేనేజర్ అనంత కిషోర్ మాట్లాడుతూ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లుఏర్పాటుచేసుకుంటే శ్రీనిధి రుణాలు మహిళా సంఘాలకు అందజేస్తామని తెలిపారు. శ్రీనిధి బకాయిలు పెరుగుతున్నాయని, 100 శాతం రికవరీ ఉండాలన్నారు. ఏప్రిల్ నెల నుంచి కొత్త ఎంటర్ప్రైజెస్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. రుణాలు తీసుకున్న సంఘాలు సక్రమంగా రుణాలు చెల్లిస్తే ఇన్సెంటివ్ ఇస్తామన్నారు. 31 మార్చి వరకు బకాయిలు పూర్తిగా చెల్లించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ వార్డు అధికారులు ప్రతిరోజు ఒక గంట సమయము మెప్మా కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. పట్టణం లో 55 మంది మహిళలు బ్యూటీ పార్లర్ లను నిర్వహించెందుకు రూ.70 లక్షల శ్రీనిధి రుణం తీసుకున్నారని తెలిపారు. వచ్చే మార్చి 31 నాటికి 100 శాతం ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయాలని కోరారు. ప్రతి ఇంటికి టాక్స్ నోటీస్ అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలోమున్సిపాలిటీ మేనేజర్ జ్ఞానేశ్వరి, డిఆర్డిఏ. ఏపిడి.శ్రవణ్ కుమార్ ,శ్రీనిధి రీజనల్ మేనేజర్ ,శ్రీలేఖ మెప్మా టిఎంసి బక్కయ్య సి ఓ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనిధి మేనేజర్ సుధాకర్ అసిస్టెంట్ మేనేజర్లు మల్లేశ్వరి, ఉమా వార్డు అధికారులు , రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ చేరిన ఇంటర్ పరీక్ష పేపర్ బండిల్స్



**కోదాడ, మేజర్ న్యూస్ :**ఈనెల 25 నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల సందర్భంగా సూర్యాపేట ఇంటర్ బోర్డు బల్క్ సెంటర్ నుండి, సెట్ ఏ పరీక్ష పేపర్లు కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్కు శనివారం చేరుకున్నాయి . కోదాడ లోని 7 పరీక్ష కేంద్రాలు కు చెందిన చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులు, రిసీవ్ చేసుకొని పోలీస్ స్టేషన్ లో భద్రపరచడం జరిగింది. పరీక్ష పేపర్లు చీఫ్ కస్టోడియన్ వేముల వెంకటేశ్వర్లు, కస్టోడియన్ నాగరాజు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, పిచ్చిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రేపాకుల గురవయ్య, రమణా రెడ్డి, బషీర్ రున్నిసా, జాన్ పాషా, శోభ, గోపమని, రజిత, శ్రీధర్ లు పాల్గొన్నారు. సెట్బి, సెట్సి పరీక్షాపేపర్లు నేడు రానున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ ఆయన మాట్లాడుతూ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించి శాలువలతో పూలమాలలతో అభినందించి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో జిల్లాఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గళ్ళ వెంకటేశ్వర్లు చిత్రం రాల నాగయ్య మంద వెంకటేశ్వర్లు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పట్టణం అధ్యక్షులు మీసాల శరత్ బాబు ఎంజే ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు విశాఖ ఒగ్గు .పాల్గొన్నారు.

# ఈనెల 23న జరిగే క్షీరాభిషేక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**వలిగొండ, మేజర్ న్యూస్:** ఈనెల 23న వలిగొండ పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్దఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీని వాస్ ఆదేశం మేరకు జరిగే క్షీరాభిషేక కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి పిలుపునిచ్చారు. శనివారం వలిగొండపట్టణ కేంద్రంలో ఉద్యమకారులఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాత్రికేయుల సమావేశంలో ప్రకటించడం పట్ల వారికి కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసేందుకు మండల నలుమూలల నుండి ఉద్యమకారులంతా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు చిలుగూరి సత్తిరెడ్డి,జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, బొడిగే సుదర్శన్, కళాకారుల విభాగం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎదురుగట్ల యాదగిరి, కొండూరు సత్తయ్య, కన్నెకంటి శ్రీనివాసచారి, ఎదురుగట్ల లక్ష్మయ్య, ఎదురుగట్ల సందయ్య, ఎడవల్లి కిరణ్, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరాయంగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్యశిబిరాలు

## నేడు 12వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం హర్షం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు

**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు నియోజకవర్గ ప్రజల కంటిచూపుకు కవచంగా మారారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.కంటి చూపుతో ఇబ్బంది పడుతున్న వృద్ధులు, మహిళలు, వయోజనులకు కంటి ఆపరేషన్లు చేయిస్తూ కంటి ఆపరేషన్ అవసరం లేని వారికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.పేదోళ్ల కండ్లలో వెలుగులు చూడాలనే తలంపుతో తానే పెద్దకొడుకుగా మారి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా మొదలైన ఉచిత కంటి వైద్య శిబిరాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి.ఇప్పటికే ఏడు మండలకేంద్రాలలో రెండు మున్సిపాలిటీలలో వైద్య శిబిరాలు పూర్తయ్యాయి.మునుగోడు మండల ప్రజలకు మరోమారు ఉచిత వైద్య శిబిరం నిర్వహణ పూర్తయింది.ఇప్పటి వరకు 11 విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 8424 మందికి కంటి పరీక్షలు చేయించి, 1747 మంది కి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి, 3427 మందికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, రెండవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడులో నిర్వహించిన మూడవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండల ప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నాలుగవ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ఐదవ విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చండూరు మండల ప్రజలకు బంగారిగడ్డ గ్రామంలో నిర్వహించిన ఆరవ విడత వైద్య శిబిరంలో 198 మందికి, ఘట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన




ఏడవ విడత వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణ్ పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎనిమిదవ విడత వైద్య శిబిరంలో 132 మందికి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన తొమ్మిదవ విడత వైద్యశిబిరంలో 82మందికి ,చౌటుప్పల్ మండలప్రజలకులక్కారంలో నిర్వహించినన పదవ విడత వైద్య శిబిరంలో 160 మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు.తిరిగి రెండవ సారి మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించిన పదకొండవ విడత వైద్య శిబిరంలో 257 మందికి కంటి ఆపరేషన్లు పూర్తిచేశారు.మళ్లీ నేడు చండూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు , చండూరు మున్సిపాలిటీలోని పది వార్డుల ప్రజలకు మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో 12 వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.రాబోయే మూడు సంవత్సరాలలో నియోజకవర్గ వ్యాప్తంగాఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.ఆ ప్రణాళికలో భాగంగానే 10 వేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు.చండూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, మున్సిపాలిటీలోని పది వార్డుల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఇప్పటికే గ్రామాలలో, మున్సిపాలిటీలో టామ్ టామ్ వేయించి ప్రచారం స్థానిక నాయకులు నిర్వాహించారు.

## ఘనంగా ఎడ్యుకేషన్ ఫెయిర్



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ పట్టణం లోని గ్రీన్ ఉడ్ పాఠశాలయందు ఎడ్యుకేషన్ఫేయిర్ నిర్వహించడం జరిగింధి, ప్రారంబొత్సవ కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన హుజూర్ నగర్ మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్గౌడ్ ప్రారంభించారు,విధ్యార్ధులు అనేక రకాల సైన్స్ మరియు విజ్ఞాన సంబంధిత పరికరాలతో ఏర్పాటు చేసిన మోడెల్స్ పలువురిని ఆకర్షించాయి, దీనిద్వారా విధ్యార్ధుల్లో విజ్ఞాన పరిజ్ఞానం అబివృద్ధి జరుగుతుంది అని, విజ్ఞాన్ని వెలికితీసే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం లో గ్రీన్ఉడ్ పాఠశాల ముందు ఉంటుంది అని పాఠశాల ఛైర్మన్ తుమ్మ లూర్దు మార్రెడ్డి పేర్కున్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మున్సిపాల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ ఛైర్మన్ శ్రీ తన్నీరు మల్లికార్జున్ , హుజూర్ నగర్ 25వ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శ్రీ కోతి సంపత్ రెడ్డి , 3వ వార్డ్ కౌన్సిలర్ సులువ నాగ లక్ష్మి చంద్ర శేకర్, 4వ వార్డ్ కౌన్సిలర్ దొంతి రెడ్డి పద్మ , 5వ వార్డ్ కౌన్సిలర్ యరగాని సుష్మా మురలి , 19వ వార్డ్ కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ , పాఠశాల ఛైర్మన్ తుమ్మ లూర్దు మార్రెడ్డి, డైరెక్టర్ తుమ్మ సరిత, ప్రిన్సిపల్ రాజ రెడ్డి, గ్రీన్ఉడ్ డే క్యాం పస్ ప్రిన్సిపల్ కృష్ణ రావు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ లకు సన్మానం



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికైన గడ్డం స్వప్న, వైస్ ఛైర్మన్ పల్లెర్ల వెంకన్న, నూతన కౌన్సిలర్లతోపాటు, కమిషనర్ సతీష్ కుమార్ ను శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. యాదగిరిగుట్ట దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు కారంపూడి నర్సింహచార్యులు, ఆలయ అర్చకులు బ్రహ్మదేవుల మానస వెంకటరమణాచార్యులు, ఆలయ శాశ్వత ధర్మకర్త ఎగమాటి రాంరెడ్డి సమక్షంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షుడు సోలిపురం చంద్రారెడ్డి, అధ్యక్షుడు ముప్ప వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుండ మల్లేశం, ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, కోశాధికారి ఆమనగంటి వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు మొగుళ్లపల్లి సోమయ్య, ముప్ప తిరుమల్ రెడ్డి, సోలిపురం శైలజ, జయశ్రీ, బుక్క శేఖర్, సిహెచ్ నరేష్, ఆలయ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడాలి



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు ఇంట్లో బడిలో తమ మాతృభాషలో మాట్లాడే స్పందించే అవకాశంఇవ్వాలని మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా యుపిఎస్ గాంధీ పార్క్పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురువనాయక్ ఆధ్వర్యంలోశనివారం జరిగిన మాతృభాషా దినోత్సవంకార్యక్రమంలో ఎంఈఓ ధర్మానాయక్ అన్నారు మాతృభాషాదినోత్సవ సందర్భంగా పిల్లలు తమ తల్లిభాషల్లో మాట్లాడడం అవును అవమానకరం కాదని విధిగా బడిలో ఇంట్లో తల్లి భాషలోనే మాట్లాడాలన్నారు. బడులన్నీ ఇంగ్లీష్ మీడియంగా మారడం వల్ల విద్యార్థుల్లో మాతృభాష పట్ల అవగాహన సన్నగిల్లిందని టీచర్లు పిల్లల్లో తల్లి భాష పట్ల మమకారాన్ని పెంచడానికి ప్రతిరోజు గ్రంథాలయ పుస్తకాలు చదివించడం ప్రార్ధనలో చాలా విషయాల్లో చర్చించడం పద్యాలు పాటలు చెప్పించడం నిరంతరాయంగా చేయాలని ప్రభాకర్ కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషలోని అద్భుతమైన కథల పుస్తకాలను ఇతర బాల సాహిత్యాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవలాల్ జయంతిని విజయవంతం చేయాలి



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** మిర్యాలగూడనియోజకవర్గంలో ఈ నెల 23న జరగనున్న శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతిని జయప్రదం చేయాలని సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొర్ర నాగు నాయక్,రవితేజ నాయక్ కోరారు.శనివారం మిర్యాలగూడ పట్టణం లోని ఎఫ్ సి ఐ లో హమాలీలకు సేవాలాల్ జయంతి ఉత్సవాల గురించి ఆహ్వాన పత్రాలు అందించి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. అత్యంత వైభవంగా నిర్వహించబడే సేవాలాల్ జయంతి ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో పాల్గొని బోగ్ బండారూ కార్యక్రమంలో పాల్గొనాలని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని సూచించారు. గిరిజన వేషాధారణ, డప్పు వాయిద్యాలు, కోలాట బృందాలతో ఎంపీడీవో కార్యాలయం నుండి బంజారా భవనం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు దాస్య నాయక్,భాస్కర్ నాయక్, బాలాజీ నాయక్,విజయ్ నాయక్,బాల నాయక్ పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** శనివారం రోజు గుట్ట పట్టణం లోని 10వ వార్డు లోగల కొబ్బరికాయల కోట దగ్గర చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్గౌడ్ చేతులమీద నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదనంతరం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనైనది. ఇట్టిసమావేశం లో కౌన్సిల్ సభ్యులు తమ తమ వార్డు లోని విద్యుత్సమస్యలపై విద్యుత్ అధికారులకు తెలియజేయడం జరిగింది. వచ్చిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని విద్యుత్ అధికారులు తెల్పినారు. ఇట్టి కార్యక్రమంలో చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచంద్ర, కమిషనర్ ఎం.లింగస్వామి, 1వ వార్డు బోడ రాధ, 2వ వార్డు మధు బూడిద, 4వ వార్డు కాటబత్తిని స్వప్న, 5వ వార్డు బిట్టు సరోజ, 6వ వార్డు కర్రె మాధవి, 7వ వార్డు పేలిమెల్లి లావణ్య, 8వ వార్డు పెరబోయిన సత్యనారాయణ, 9వ వార్డు సాదునేని ధనలక్ష్మి, 11వ వార్డు ముక్కెర్ల మల్లేష్, 12వ వార్డు బబ్బూరి శ్రీధర్, పాల్గొన్నారు.

## మున్సిపల్ ఛైర్మన్ , వైస్ ఛైర్మన్లకు సన్మానం



**నేరేడుచర్ల మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మున్సిపల్ ఛైర్మన్ , వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కొణతం చిన్న వెంకటరెడ్డి, నూకల సందీప్ రెడ్డి లకు పట్టణ బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, పట్టణ నాయకుల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని తదుపరి అందరూ ప్రజల అభివృద్ధికై అవసరాలపై శ్రమించాలని, ప్రజలను రాజకీయ పార్టీల పరంగా చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను ఇప్పిచ్చేలా చూడాలని, మన నేరేడుచర్లను అభివృద్ధి పథంలో నడిపించుటకు ప్రతిపక్షాలుగా ఎల్లప్పుడూ మా మద్దతుగా ప్రయత్నం చేస్తామని అందుకు అధికార పార్టీ నిజాయితీతో పని చేయాలని కోరారు మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లు మేము కూడా రాజకీయాలకు అతీతంగా ప్రజలకు పథకాలు అమలు చేస్తామని, తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, రాష్ట్ర నాయకులు బాలవెంకటేశ్వర్లు, తాళ్ల నరేందర్ రెడ్డి, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు పురిమళ్ళ రామ్మూర్తి, ఆకుల జగతయ్య, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నందిపాటి హిందూజ, లక్ష్మీనారాయణ, నాగిరెడ్డి, కాలం శైలజ పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో చెలరేగిపోతున్న మట్టి మాఫియా

## పల్లె ప్రకృతి వనం నుంచి ఏదేచ్ఛగా ఎర్ర మట్టి అక్రమ రవాణా





**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** అవినీతి అధికారుల సహకారం అధికార పార్టీ అండదండలతో మిర్యాలగూడ నియోజకవర్గంలో మట్టి మాఫియాచెలరేగిపోతుంది. మూడు జెసిబి లు ఆరు ట్రిప్పర్లు అన్న చందంగా మట్టి మాఫియా ప్రభుత్వ భూములలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మట్టిని తవ్వి ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్నారు. మిర్యాల గూడ నియోజవర్గంలోని అడవిదేవులపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ రూరల్ ప్రాంతాలతో పాటు వేములపల్లి మాడ్గులపల్లి మండలాలలోని విలువైన భూగర్భ సంపదను దోచుకోవడమే ధ్యేయంగా ముఠాగా ఏర్పడి అక్రమ మట్టి వ్యాపారాన్నియాద్దేచ్చగా కొనసాగిస్తుంది. ఇంత జరుగుతున్న అడ్డుకోవాల్సిన రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల అధికారులు అక్రమ మట్టి మాఫియా అందించే కాసులకు దాసోహమై కళ్ళు మూసుకునికూర్చుంటుండగా, అక్రమ మట్టి మాఫియా వెనక అధికార పార్టీ నాయకుల అండదండలు ఉండడమే అధికారుల మౌనానికి సమాధానమని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. మిర్యాలగూడ మండలంఆలగడప రెవెన్యూ గ్రామ శివారు సుబ్బారెడ్డి గూడెం గ్రామంలో పల్లె ప్రకృతి వనంఏర్పాటుకి గతే కసీఆర్ ప్రభుత్వం కేటాయించిన భూమి నుండి అధికార పార్టీ నాయకులుగా చలామణి అవుతున్న కొందరు అవినీతి అధికారులు,అధికార పార్టీ అండదండలతో యదేచ్చగా జెసిబి లతో మట్టిని తవ్వి భారీ టిప్పర్ల సహాయంతో మిర్యాలగూడ పట్టణంలోని ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ భూమిలోని మట్టిని విక్రయించి సొమ్ముచేసుకుంటున్నారు. గ్రామానికి చెందిన రైతులు,గొర్రెలు మేకలు, గేదెలు మేపుకుంటామని ప్రాధేయపడినప్పటికీ పెడ˜చెవినపెట్టి, గ్రామపంచాయతీ తీర్మానం, గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా పల్లె ప్రకృతి వనం నుండి అక్రమంగా మట్టిని త్రవ్వి ప్రభుత్వ రహదారి పేరు చెప్పి ప్రైవేటు వెంచర్ లకు మట్టినితరలిస్తున్నారని గ్రామస్తులువాపోతున్నారు. ఎన్నో సార్లు అధికారులనువేడుకున్నప్పటికీ పర్మిషన్ ఉందని చెప్పేసి ఇష్టాను సారంగా మట్టిని తరలిస్తున్నారని ఇప్పటికే సమీపంలోని రైస్ మిల్లులు కాలుష్యం పొల్యూషన్ ఊరు మీదికి వస్తుందని, ఇప్పుడుఊరికిఆధారువు గా ఉన్న మట్టి గుట్టలు తరలి పోతే మా పరిస్థితి ఏం టని గ్రామస్తు లు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధితఅధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందనిఅయినప్పటికీ దున్నపోతు మీద వర్షం కురిసిన చందంగా అధికారుల ప్రవర్తన ఉండగామా ఫిర్యాదులను చెత్తబుట్టలో పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఆలగడప రెవెన్యూ సమీపంలోనే ఇలాంటి అక్రమ మట్టి వ్యాపారంయాద్దేచ్చగా కొన సాగుతుండగా మిర్యాలగూడకు బహు దూరం లో ఉన్న ఇతర మండలాల లో అధికార పార్టీ నాయకుల కనుసన్నలలో అక్రమ మట్టి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందంగా విరజిల్లుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమాన్ని, పర్యా వరణాన్ని దృష్టిలో ఉంచుకొని అక్రమ మట్టి వ్యాపార మాఫియా పై తక్షణ చర్యలు చేపట్టి భూగర్భ సంపదను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## కౌన్సిలర్లు వార్డుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** పట్టణ అభివృద్ధిలో కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించాలని ప్రజా సమస్యలపరిష్కారమేపరమా వధిగా పని చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని 29వ వార్డు కౌన్సిలర్గా ఎన్నికైన షేక్ జావిద్,43 వ వార్డు కౌన్సిలర్గా ఎన్నికైన షేక్ షబానా బేగం- అయూబ్ లనుఆయనమర్యాదపూర్వకంగా కలిసి,శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూకల వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూప్రజలు మీపై ఉంచిన నమ్మకా న్ని వమ్ముచేయకుండావార్డులలో మౌలిక సదుపాయాల కల్పన కు ప్రాధాన్యతను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అందరినీ కలుపుకుని సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మిర్యాలగూడ పట్టణానికి మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొని నూతన కౌన్సిలర్లకు తమ మద్దతును ప్రకటించారు. పదవీ బాధ్యతలు చేపట్టిన షేక్ జావిద్, షేక్ షబానాబేగం –అయూబ్ లు మాట్లాడుతూ తమ గెలుపు కు సహకరించి న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూవార్డుఅభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తామనిహామీ ఇచ్చారు.

## మున్సిపల్ ఛైర్మన్ వైస్ ఛైర్మన్ లకు సన్మానం



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన నేరేడుచర్ల మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన నేరేడుచర్ల మున్సిపల్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కొనతం చిన్న వెంకటరెడ్డి వైస్ ఛైర్మన్ గా నూకల సందీప్ రెడ్డి లకు నేరేడుచర్ల ధాన్యం కమిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా 9వ వార్డు కౌన్సిలరు శ్రీకాంత్ 12వ వార్డుకౌన్సిలరు అబ్బద్లు కలిమ్ సన్మానించారు ఈ కార్యక్రమంలో అసోయేషన్ కమిటీ ప్రెసిడెంట్ బూసిపల్లి వెంకటరెడ్డి. ట్రెజరర్ పోతుగంటి సత్యనారాయణ. మరియు రాచకొండ శ్రీనివాసరావు .భువనగిరి అంజయ్య .గుండా సత్యనారాయణ మాసేట్టి సైదయ్య వెంపటి వెంకన్న. యాద అనిల్. యాదవ్ శేఖర్. సోమాచారి. మాశెట్టి మోహన్. గరిణె వేణుగోపాల్ .తోగరు వెంకటేశ్వర్లు. గరిణె ప్రసాదు .గరిణే కామేశ్వరావు.మాజికౌన్సిలరు నాగయ్య. సైదులు పాల్గొన్నారు.

## జాతరకు ఏర్పాట్లు చేయిస్తున్న సర్పంచ్



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్ :** నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామికి ఈ నెల 25 వ తేదీ నుండి 28 తేదీ వరకు జాతర ఉన్నది,ఈ యొక్క జాతరకు సర్పంచ్ పులికంటి సుధాకర్ (నేరడుగొమ్ము మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు) జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను చేయిస్తున్న సర్పంచ్,గుట్టపైకి వాహనాలు వెళ్లడానికి దారి ఏర్పాటు చేశారు. 25 వ తేదీ బుధవారం గుట్ట మీదికి స్వామివారి ప్రవేశం రాత్రి తలంబ్రాల కార్యక్రమం,26 వ తేదీ గురువారం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, 27వ తేదీ శుక్రవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు తెల్లవారుజామున అనగా శనివారం ఉదయం తేరు(రథోత్సవం) జరుపబడునని ఆలయ ప్రధాన పూజారి గొట్టిముక్కల గణేష్ శర్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. సర్పంచ్ పులికంటి సుధాకర్ గ్రామ ప్రజలకు ఈ యొక్క జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ పులికంటి సుధాకర్,ఆరేకంటి గోపాల్,వరికుప్పల సైదయ్య పాల్గొన్నారు.

## భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట కలెక్టరేట్ మేజర్ న్యూస్:** సూర్యాపేటజిల్లాలో నిర్మించ తలపెట్టిన వివిధ ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, టీజీ ఐఐసి, రైల్వే శాఖ, పంచాయతీరాజ్ అధికారులతో భూ సేకరణ పనులపై వేబేక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులు,వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ మరియు పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులు త్వరితగతిన నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్, సూపరిడెంట్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు అంటే నిరుపేదల భవిష్యత్తును మార్చే జ్ఞానపీఠాలు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 11 వార్డులో జరుగుతున్నటువంటి గ్రంథాలయ పనులను పరిశీలించి ఎక్కడ లోపం రాకుండా పనులను పర్యవేక్షిస్తానని గ్రంథాలయాలు అంటే ఆధునిక దేవాలయాలతో సమానమని అన్ని అంగులతో కూడినటువంటి వసతులను కల్పించాలని వాటిని నిరుపేదలే ఎక్కువగా ఉపయోగించుకుంటారు కాబట్టి వారికి అన్ని సదుపాయాలు కలిగేలా చర్యలు తీసుకుంటానని నిత్యం ప్రజా సమస్యలను పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని నిరుపేదలకు అండగా ఉంటానని, సమస్యలను నా దృష్టికి తీసుకొస్తే వాటినే వెంటనే పరిష్కరిస్తారని ఆమె వార్డ్ ప్రజలకు తెలిపారు.

## బోర్డులకు మాత్రమే పరిమితమైన.. క్రీడా ప్రాంగణాలు...



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ఆయా గ్రామపంచాయతీలో యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం పల్లెల్లో క్రీడా ప్రాంగణాలను నెలకొల్పింది. ప్రాంగణాలు వినియోగంలోకి రాక నిరుపయోగంగా మారాయి . కొన్ని గ్రామాల్లో బోర్డులను తొలగించి మైదానాలను సొంత పనులకు, వ్యక్తిగతంగా వినియోగించుకుంటున్నారు. మరికొన్ని గ్రామాల్లో అవసరం లేని చోట బోర్డులు ఏర్పాటు చేసి నిధులను దుర్విని యో గం చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి. మరికొన్ని గ్రామాల్లో ఇసుక డంపులకు ఇసుక దళారులువినియోగించుకుంటున్నట్లు సందర్భాన్ని స్థానికులు తెలుపుతున్నారు. కనగల్ మండల కేంద్రంలోని గతంలో క్రీడా ప్రాంగణ స్థలాన్ని ఇళ్ళ స్థలాలకు.. కొంత˜మందికి పట్టాలను గత ప్రభుత్వం ఇచ్చింది. మరికొన్ని ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన బోర్డులను ఏర్పాటు చేశారు . అవి బోర్డులకే పరిమితమయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని విని యోగం లోకి తేవాలని మండలంలోని యువకులు , వయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# నరసింహుడు వటపత్ర శాయి అలంకారంలో భక్తులకు దర్శనం

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:**

తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజున ఉదయం వటపత్ర శాయి ,సాయంత్రం నరసింహుడు హంస వాహన అలంకార సేవలో తిరు మాడ వీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి అలంకార, వాహన సేవలు ప్రధానాలయంలో స్వామివారికి నిత్య ఆరాధనలు అనంతరం పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం.. స్వామివారిని ఉదయం వటపత్ర శాయి, విహరింపజేశారు. మేళతాళాలు మంగళ వాయిద్యాల ' హోరులో 'స్వామివారు మాడవీధుల్లో ఊరేగి భక్తులకు కనువిందు చేశారు.శనివారం రోజు రాత్రి హంస వాహన అలంకార సేవపై భక్తులకు దర్శనం ఈ నెల24న స్వామి అమ్మవార్ల ఎదుర్కొలు మహోత్సవం,25న నిర్వహించే లక్ష్మీ నరసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవశ్ 26 తారీకు దివ్యవిమాన రథోత్సవం,28 తేదీన అష్టోత్తర శతకటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. ఈ వేడుకలను పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, పారాయనీకులు, అర్చక బృందం, వేద పండితులు నిర్వహించినారు. ఈ వేడుకలలో ఆలయ కార్యనిర్వాహణాధికారి జె. భవాని శంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ వాణి



భరత్ గౌడ్, ఉప కార్యనిర్వాహణాధికారి, కార్యనిర్వాహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**వటపత్రశాయి అలంకార శేష విశిష్టత..**

భగవానుడి సృష్టి ప్రారంభ దశలో సమస్త విశ్వములు బ్రహ్మాండములు అన్ని లోకములు జలములతో నిండి ఉండగా ఆ జలములపై భగవానుడు ఒక మఱి ఆకుపై అరవిందము వంటి చేతితో పవళించి తన లీలా విలాసమును ప్రకటించుచూ పదారవిందములను ముఖారవిందంలో నిలుపుదల చేసి తన కడుపులో గల 14 లోకములకు సమస్త ప్రాణములకు ప్రకృతికి అమృతమును అందించి వాటిని సంరక్షించిన తీరు ఈ వటపత్ర శాయి అలంకారంలో దర్శించవచ్చును.

# యూరియా కోసం రైతుల ధర్నా



**మిర్యాలగూడ(వేములపల్లి),మేజర్ న్యూస్:** రైతులకు యూరియా తిప్పలు తప్పడంలేదు ఆన్ లైన్ విధానం రైతులకు శాపంగా మారిందని ఆగ్రహం వ్యక్త శనివారం వేములపల్లి మండల కేంద్రంలో యూరియా సరఫరా సమస్యపై రైతులు ఆందోళనకు దిగారు. పాత పద్ధతిలోనేయూరియా పంపిణీ చేయాలని,కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట నార్కెట్‌పల్లి–అద్దంకి,రహదారిపై రైతులు బైఠాయించి ధర్నా నిర్వహించారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేయాలంటే స్మార్ట్‌ఫోన్ లు అవసరమవుతున్నాయని, తమలో చాలా మందికి స్మార్ట్ ఫోన్లు లేకపోవడంతోఇబ్బందులుఎదురవుతున్నాయని రైతులు వాపోయారు. ప్రభుత్వం సరైన రీతిలో యూరియా సరఫరా చేయడం లేదనివిమర్శించారు.సమాచా రం అందుకున్న ఏవో కిషోర్ నాయక్, ఏఈఓ నితిన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# యాప్ ను ఎత్తివేసి రైతులకు సరిపడా యూరియా అందించాలి

**మున్సిపల్ ఎన్నికలలో ధన బలం ప్రలోభాలతో గెలుపు**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:**

యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని, యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎంరాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిఅన్నారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ పొలాలు పొట్టదశలో ఉన్నా యని ఈ సమయంలో వ్యవ సాయానికి యూరియా ఎంతో అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందు లుపడుతున్నారని,చాలామంది అవగాహన లేని రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థి తులు ఉన్నారని ఆయన అన్నారు. యాప్ ద్వారా యూరియా కోసం సబ్మిట్ టచ్ చేయగానే యూరియా స్టాక్ లేనట్లు వస్తుందని రైతులు ఆవేదనవ్యక్తం చేస్తున్నార నిఆయనవివరించారు. సంబం ధిత వ్యవసాయశాఖఅధికారు లు యూరియా కొనుగోలు కోసం యాప్ ప్రక్రియను ప్రవేశ పెట్టారో వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులకు కావలసినంత యూరియాను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు. అవసరమైతే కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి రైతులకు యూరియా కొరత రాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు.

**మున్సిపల్ ఎన్నికల్లో ధన బలం ప్రలోభాలతో గెలుపు..**

మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికలలో ప్రలోభాలతో ధన బలంతో గెలిచారని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. నైతిక విలువ లు లేవని తప్పుడు పద్ధతుల తో వ్యాపార దృక్పథంతోఉన్న వారిని ప్రజలు గెలిపించారని ఆయన అన్నారు. ధనబలంతో గెలిచినవారు రాబోయే రోజులలో



అందుబాటులోఉండరని వార్డులలో ఎలాంటి సమస్యలు పరిష్కరించాలే రని ఆయన అన్నారు. ప్రజలకు ఇబ్బందులు తప్ప వని అన్నారు. డబ్బు పెట్టి గెలిచినవారుస్వప్రయోజనాల కోసం ఆలోచిస్తారే తప్ప ప్రజల గురించి ఆలోచించారన్నారు. నిరంతరం అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసేవ్యక్తుల ను గెలిపించాలని, రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల లో సేవ చేసే వారికే అవకాశం ఇవ్వాలని రంగారెడ్డి కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం పట్టణ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతం ెడ్డి, పాండు, సిపిఎం అనుబంధ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ పట్టణ కార్యదర్శి జగదీష్ చంద్ర, సిపిఎం వేములపల్లి మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు .

# రూ. 5 వేలు ఆర్థిక సహాయం



**మిర్యాలగూడ (వేములపల్లి),మేజర్ న్యూస్:** మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన మెరుగు వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. స్థానికుల ద్వారా విషయంతెలుసుకున్న సల్కునూరు ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం తాజా మాజీ చైర్మన్ గడ్డం స్పురధర్ రెడ్డి మృతు రాలికుటుంబానికి రూ.5000 వేలునగదు ఆర్థిక సహాయం అందించారు.ఈసందర్భంగా చరవాణిలోకుటుంబ సభ్యులనుపరామర్శించి అధైర్య పడవద్దు అన్ని విధాలుగా అండగాఉండి ఆదుకుంటానని భరోసా కల్పించారు .ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ బిక్షం,నాయకుల ఎకోల.మల్లయ్య,వాకిటిబిక్షం,కోల.వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# అజ్మీర సౌజన్య కుటుంబ సభ్యులకు పరామర్శ



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందిన దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన అజ్మీర. సౌజన్య(31)కుటుంబాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పరామర్శించారు.కల్లేపల్లి గ్రామానికి చేరుకొని సౌజన్య కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాలతో ఇలాంటి దుర్ఘటనలు జరగడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని అధికారులను కోరారు.మృతురాలు సౌజన్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు దుర్గంపూడి నారాయణ రెడ్డి, అంగోతు హతిరాం నాయక్, పడిగపాటి సైదిరెడ్డి, పలసాని రాంరెడ్డి,ధీరావత్ పాచు నాయక్, రజిత మల్లు నాయక్, పురన్ సింగ్, శ్రీనివాస్,లింగా నాయక్, పున్ని.శ్రీను,భాష్య,బద్య,వాగ్య నాయక్, ప్రసాద్, మెగా నాయక్, రమావాత్ వినోద్ నాయక్,రమేష్ నాయక్, వాంకుడోతు సేవానాయక్, పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# సమస్య చెప్పండి..పరిష్కరించే బాధ్యత నాది

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సమస్యలు చెప్పండి పరిష్కరించే బాధ్యత నాదని సూర్యాపేటమున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదితలక్ష్మాది అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ శ్రీ సాయి దత్త మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి దత్త మందిరం అధ్యక్షుడు యర్లగడ్డ రవీంద్రబాబు, ఆలయ కమిటీ, 20 వార్డు కౌన్సిలర్ చెంచాల మణిలత, శ్రీనివాస్ ఆధ్వర్యంలో చైర్పర్సన్ కుటుంబ సభ్యులకు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసిన వార్డు అధికారులతో మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో శానిటేషన్, స్ట్రీట్ లైట్లు, మంచినీటి సరఫరా మెరుగ్గా ఉండాలని అందుకోసం ఎలాంటి ఇబ్బందులు ఉన్న తనకు చెబితే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రస్తుతానికి మున్సిపల్ జెసిబి రిపేరులో ఉన్నందున తన సొంత జెసిబి అందుబాటులో ఉందని వార్డులో ఎలాంటి పనులు ఉన్న దానితో చేయించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వార్డు అధికారులంతా యంగ్ స్టార్స్ ఉన్నారని ఎలాంటి సమస్య ఉన్న భయపడకుండా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. జమ్మిగడ్డ 20వ వార్డు కౌన్సిలర్ చెంచల మణిలత శ్రీనివాస్ తో పాటు వార్డు అధికారి కిరణ్ లు వార్డులో మేజర్ డ్రైనేజీ కాలువలో చెత్త పేరుకుపోయి కాలువలు సాఫీగా



పోవడం లేదని చెప్పడంతో వెంటనే తన జెసిబిని పంపిస్తానని సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా తెలిపారు. వార్డుల్లో ఎలాంటి సమస్యలు ఉన్న తనదృష్టికి తీసుకురావాలని పరిష్కరించే బాధ్యత తాను సొంతంగా అయినా తీసుకుంటానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో యువ నాయకులు చెంచాల నిఖిల్ నాయుడు, విజయలక్ష్మి వడ్డేపల్లి రాము, మాధవిలత, నరేందర్, సునీత, వరలక్ష్మి, సైదులు, సైదమ్మ, నాయకులు రాచకొండ శ్రీనివాస్, నాగరాజు, సతీష్ తదితరులు ఉన్నారు.

# జై భారత్ రణభేరి సభ గోడ పత్రిక ఆవిష్కరణ

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జై భారత్ ఆధ్వర్యంలో ఈనెల 24న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు హైటెక్ బస్టాండ్ సమీపంలో శ్రీ లక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ నిర్వహించనున్న జై భారత్ సామాజిక విప్లవ రణభేరి సభ గోడపత్రిక, కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రణభేరి రాష్ట్ర ఆర్ఓసి కన్వీనర్ కదిజ్ఞాసి డాక్టర్ ముప్పారం ప్రకాశం మాటాడుతూ గాంధీఅంబేద్కర్ల ఆశయాలు సాధిద్దాం, మనువాదాన్ని, మతోన్మాదాన్ని అంతం చేద్దాం అనే నినాదంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల ఐక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రణభేరి సభను విజయవంతం చేయడానికి పోరాట సంస్థల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు గుండు వెంకన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభూ, జై భారత్ బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, బహుజన న్యూస్ ఛానల్ అధినేత జిలకర కృష్ణాకర్, జై భారత్ ఎస్టీ



పోరాట వేదిక భూక్యా శ్రీను నాయక్, జై భారత్ పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి పంబాల రాజు, జంబూ రాజ్యం రాష్ట్ర నాయకులు పత్తెపురం యాదగిరి, నాగయ్య, కళాశ్రీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. రణభేరి సభ ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం సాధనపై విస్తృత చర్చ జరగనుందని నాయకులు తెలిపారు.

# సంఘ బంధం భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్

**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మాచారం గ్రామశీలో మహిళా సంఘం బంధం 1 భవన నిర్మాణానికి 10 లక్షల వ్యాయామంతో మంజూరైన నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ ఇటికాల శ్రీను మాజీ సర్పంచ్ అనిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని,మహిళల ఆర్థిక సాధికారతకు మహిళా సమైక్య సంఘాలు కీలకమని, గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సమావేశాలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు సొంత భవనాలు అవసరమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి స్వయం ఉపాధి అవకాశాల పెంపు దిశగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రతి పనికి కాంగ్రెస్ ప్రభుత్వం తన వంతు కృషి చేస్తుందని మహిళా సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సరితా సందీప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లక సైదులు, గడ్డం జగన్మోహన్ రెడ్డి మాజీ ఉప సర్పంచి బొల్లక రామయ్య , గండమల్ల రమేష్, వార్డు సభ్యులు పేరం మస్తాన్,భూక్యా మంగత, పేరం



శుభ కీర్తి మధు, బొల్లక సైదులు, నాయకులు బోల్లక బక్కయ్య, బోలక సైదు లు,కారింగుల వెంకన్న, చిత్రం వెంకన్న, వీరబోయిన జానయ్య , గద్దల ప్రశాంతు, మంద సైదులు, వెలుగు సీసీ పద్మావతి,విఓఏ జయమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది పేరం అంతోని, ముత్తమ్మ, గంగరాజు, జాను. తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞాన్ స్కూల్స్‌లో ఐఏఎస్, ఐపీఎస్ ఫౌండేషన్‌కు శ్రీకారం

### విద్యార్థులకు ఉన్నత లక్ష్యాల దిశగా మార్గదర్శనం ప్రారంభించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు





భువనగిరి ప్రతినిధి, **మేజర్ న్యూస్:** భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పగిడాల జలందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐఏఎస్, ఐపీఎస్ ఫౌండేషన్ ప్రోగ్రాంను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఇలాంటి ఫౌండేషన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విజ్ఞాన్ గ్రూప్ ఆఫ్ స్కూ ల్స్ చైర్మన్ డా. పగిడాల జలంధర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థల చైర్మన్ మహమ్మద్ అవేజ్ చిస్తి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, స్వర్ణగిరి ఆలయ చైర్మన్ రామారావు, లింగ నరసింహారావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రామ్ రెడ్డి, కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ అపర్ణ, స్వాతి, పక్కిరు కొండల్ రెడ్డి, విద్యార్థులు, పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు



**మాడ్గులపల్లి /వేములపల్లి, మేజర్ న్యూస్:** మాడ్గులపల్లి,వేములపల్లి మండలాలోని బిజెపినాయకు లనుశనివారంతెల్లవారుజామున పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. యూరియా కొరత,ఎఐ సమ్మిట్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రపంచ దేశాల ముందు భారత్ అవమాననించేలా చేసినందుకు నిరసనగా గాంధీ భవన్ ముట్టడికి బిజెపి పిలుపునివ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో గాంధీభవన్ ముట్టడి కి వెళ్తున్నరన్న సమాచారం తెలుసుకున్న మాడ్గులపల్లి,వేములపల్లి,పోలీసులు ముందస్తు బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులుచేశారు. ఈసందర్భం గా బిజెపి కిసాన్ మార్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్, జాన్ రెడ్డి లు మాట్లాడుతూ పోలీసుల అక్రమ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదని రాష్ట్ర ప్రభుత్వం యూరియాను అందించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. దేశ ప్రధాని మోడీ ని అవమానప రిచే విధంగా, ప్రపంచ దేశాల ముందు కాంగ్రెస్ నాయకులు ప్రవర్తించిన తీరు దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ నాయకులు దేశ అభివృద్ధిని చూసి తట్టుకోలేకపోతున్నారనిఏంచేయాలో తెలయక దేశప్రధానిని,దేశాన్ని అవమానపరిచే విధంగా ప్రపంచ దేశాల ముందు సిగ్గుమాలిన చర్యలు దిగిందని ఆరోపించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో దారమళ్ళ బిజెపి మండల ఉపాధ్యక్షులు పెదమాం ప్రసాద్, బిజెపి యువ నాయకులు నిమ్మనగోటి మహేష్, ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేకర్, సతీష్, శివ ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చిట్యాల,మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఉన్న ప్రగతి ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ అధికారుల, రాజకీయ ప్రముఖుల పాత్రను పోషించి అలరించారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయులుగా ఉంటే ఎలా ఉంటుందో తమ స్వీయ అనుభవాన్ని తెలియజేస్తూ ప్రతి రోజు పాటలు బోధించు ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారు అర్థమైందని తోటి విద్యార్థులకు తెలియజేశారు. పాము కూడా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుత్తా మహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పంతంగి నరసింహ, ఉపాధ్యాయులుపట్ల జనార్ధన్, శేఖర్, రఫిక్, హంస శ్రీ, నిర్మల, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూరు, మేజర్ న్యూస్:** కట్టంగూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి సైదులు గౌడ్ కుమార్తె వివాహం నకరేకల్ లోని విష్ణు గార్డెన్ లో జరగగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా కట్టంగూరు కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్య గౌడ్, మిట్టపల్లి శివశంకర్, అయితగోని నర్సింహ్మా, ఉపసర్పంచ్ గుండు రాంబాబు, గుండు పరమేష్ ,బుచ్చాల వెంకన్న, గోశిక అంజన్ కుమార్, కానుగు లింగయ్య, బొమ్మగోని మహేష్,మద్దెల గణేష్ ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత జంగారెడ్డి



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పహిల్వాన్ పుర్ గ్రామానికి చెందిన బండారి భారతమ్మ నాగేష్ దంపతుల కుమార్తె వివాహం యాదగిరిగుట్ట లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్ లో జరిగింది ఈ వివాహ వేడుకలకు ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు సోమవారం నిర్వహించే గ్రీవెన్స్( ప్రజావాణి) కార్యక్రమం యధావిధిగా ఉంటుందని ప్రజల సమస్యల పై దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే కలెక్టరేట్ కు వచ్చి ఫిర్యాదులు ఇవ్వవచ్చని తెలిపారు.